




జిల్లా వ్యాపితంగా ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల తెలిపారు. సోమవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు జిల్లాలోని రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చేస్తున్న తనిఖీలు చేస్తుండగా, ఆర్‌టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్, రామలింగాపురం బ్రిడ్జి తదితర ప్రాంతాలలోని చేస్తున్న తనిఖీలను ఎస్‌పి స్వయంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, మాల్స్, సినిమా హాళ్లు, వివిధ పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహించగా, ప్రధాన జాతీయ రహదారులపై ,ప్రధాన కూడళ్లలో జరుగుతున్న తనిఖీలను ఆమె పరిశీలించారు. ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎవరైనా వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా ఉంటే వారిని విచారించాలన్నారు. తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు



నగరంలో మృత్యు జాతీయ రహదారులు..!

రహదారుల నిర్మాణం అభివృద్ధికి చిహ్నం..ఒకప్పుడు చెన్నయ్- కలకత్తా జాతీయ రహదారిపై ప్రయాణం నరకాన్ని తలపించేంది. కేంద్ర ప్రభుత్వం 2001లో జాతీయ నిర్మాణాలు చేపట్టింది. ఇందులో భాగంగా చెన్నయ్- కలకత్తా జాతీయ రహదారి -5 కూడా చేపట్టారు. ఆరోజు ముందుస్తు అంచనా లేకపోవడంతో నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పరిధిలోనూ, నెల్లూరు నగర పరిధిలోనూ నిత్యం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎందరో ప్రాణాలు పోతున్నాయి. ఇప్పుడు గొలగమూడి రోడ్డు, బుజబుజ నెల్లూరు వద్ద ఎన్‌హెచ్ 16లో బ్రిడ్జి నిర్మాణాలు చేపడుతున్నా ఇంకా అనేక చోట్ల నిర్మాణాలు చేపట్టాల్సిఉంది. తాజాగా నగరంలోని ఎన్‌టిఆర్ వద్ద క్రాసింగ్ వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృత్యవాత పడడడంతో ఇప్పుడు జాతీయ రహదారల అండర్‌పాస్ బ్రిడ్జిలు చర్చకు వస్తున్నాయి.. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపధికన బ్రిడ్జిల నిర్మాణాలు చేయకపోతే మరింత నష్టం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు..

- నిత్యం ప్రమాదాలు
- 2001 నిర్మాణం..నేడు దిద్దుబాటు
- నేషనల్ హైవే అధికారుల నిర్వాహకం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జాతీయ రహదారుల నిర్మాణంతో నెల్లూరు జిల్లాతోపాటు, నగర రూపు రేఖలే మారిపోయాయి. 2001లో అప్పటి జాతీయ రహదారుల మంత్రి **ఖాండరీ** తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓజిలి వద్ద జాతీయ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2003 నాటికి చెన్నయ్- కలకత్తా నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తి చేశారు. అప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణం చేశారు. 25 సంవత్సరాల తరువాత ఎలా ఉంటుందో చూడకుండా జాతీయ రహదారుల అధికారులు వ్యవహరించారు. ఇప్పుడు ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోవడంతో తప్పు తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. 2001-15 రెండు సార్లు గూడూరుకు వచ్చిన భారీ వరదలకు ఆదిశంకరా కాలేజీ వద్ద రెండుసార్లు జాతీయ రహదారికి గండ్లు పడ్డాయి.ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆందోళనతో ఇటీవల సుమారు రూ.118 కోట్లతో మనుబోలు ఆదిశంకరా కాలేజీ వద్ద బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. వెంకటాచలం నుంచి కృష్ణపట్నంకు నాలుగు లైన్ల రహదారి నిర్మించారు.ఇక్కడ ప్రమాదాలు పెరగడంతో ఇటీవల అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంపూర్తి చేశారు. దగదర్తి, ఇతర ప్రాంతాల వద్ద అండర్‌పాస్ నిర్మాణాలు పూర్తి చేశారు. 25 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యంతో ఇప్పుడు మళ్లీ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాలు చేపడు తున్నారు. 25 సంవత్సరాల కాలంలో ఎందరో ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడ్డారు.



నగరంలో మృత్యు రహదారులు..!

కేంద్ర ప్రభుత్వం 25 సంవత్సరాల క్రితం నెల్లూరు నగర అభివృద్ధిని గుర్తించలేదు. నెల్లూరు నగరంలోని కోవూరు నుంచి బుజబుజ నెల్లూరు వరకు సుమారు 15 కిలో మీటర్ల దూరం ఉంది. మైపాడు గేటు, ఎన్‌టిఆర్ నగర్, చింతారెడ్డిపాళెం,



గొలగమూడి రోడ్డు, సుందరయ్య కాలనీ, బుజబుజ నెల్లూరు ప్రాంతం నుంచి తూర్పు వైపునకు నగరం 25 సంవత్సరాల కాలంలో విస్తరించింది. ఇప్పుడు మరింత స్పీడ్ అందుకుంటుంది. సిపిఎం, వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీలతోపాటు, ప్రజా ప్రతినిధుల పోరాట ఫలితంగా ప్రస్తుతం గొలగమూడి, బుజబుజ నెల్లూరు వద్ద అండర్‌పాస్ బ్రిడ్జిల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయి.డిసెంబర్ నాటికి పూర్తి చేస్తారు. సుందరయ్య కాలనీ నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం సుమారు ఐదు వేల మంది ప్రజలు రోజు ప్రయాణం చేస్తున్నారు. ఇక్కడ అండర్‌పాస్ లేకుండా రోడ్డును కట్ చేయడంతో అధికారులు సిఫార్సులు చేశారు. ఈ నిర్ణయంపై సిపిఎం ఆందోళనకు సిద్ధమైంది. చింతారెడ్డిపాళెం వద్ద అండర్‌పాస్ కోసం సిపిఎంతోపాటు, ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. ఇటీవల ఇందుకోసం రూ.115 కోట్లు మంజూరు చేసినట్లు ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. ఎన్‌టిఆర్ నగర్ వద్ద మరో అండర్ పాస్ బ్రిడ్జి అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రహదారిలో వాహనాలు 100 నుంచి 150 కిలో మీటర్ల వేగంతో ప్రయాణం చేస్తున్నాయి. నగరం పెరుగుతోన్న వేళ అందుకు అనుగుణంగా జాతీయ రహదారులు అభివృద్ధి జరగడం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అదికారులపై ఉంది. చింతారెడ్డిపాళెం, సుందరయ్య కాలనీ, ఎన్‌టిఆర్ నగర్ వంటి చోట అండర్‌పాస్ నిర్మాణాలు పూర్తి చేస్తే, భవిష్యత్తులో ప్రమాదాల నుంచి బయట పడే అవకాశం ఉంది.

డ్రోన్ నిఘా నీడలో జిల్లా

ప్రజాశక్తి-నెల్లూరు :అసాంఘిక కార్యక లాపాలకు అడ్డుకట్టవేసి ప్రశాంతమైన వాతావరణాన్ని ప్రజలకు అందజేసేందుకు ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాల నిఘా సహా యంతో నేరాలకు చెక్‌పెడు తున్నారు. నగర, రూరల్ నియోజకవర్గం పరిధిలో నిర్మానుష్య ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

నిలిచిన తాగునీటి సరఫరా

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరుకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గుడ్లూరు-రాళ్లపాడు భారీ మంచినీటి రక్షిత పథకం ప్రధాన మెయిన్ పైపులైను పగిలిపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. భారీ మంచినీటి పథకానికి అమర్చిన మెయిన్ పైపులైన్ గత నెల రోజుల్లో ఎక్కడపడితే అక్కడ పగిలిపోవడం తాగునీరు నేలపాలు కావడం వల్ల నీటి సరఫరాకు తరచూ ఆటంకం ఏర్పడుతుంది. గుడ్లూరు నుంచి మండలంలోని అనేక గ్రామాలకు సరఫరా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీనికి శాశ్వత పరిష్కారం చూడాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు





ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన నెల్లూరు ఎన్‌టిఆర్ నగర్ సమీపంలోని వేణుగోపాలస్వామి కళాశాల ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. చెన్నయ్ నుంచి విజయవాడ వైపు చేపల లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీకి స్కూటర్ పై ప్రయాణిస్తున్న యువకుడు అకస్మాత్తుగా అడ్డువచ్చినట్లు పోలీసులకు లభించిన సిసి టీవి ఫుటేజ్‌లో గుర్తించారు. జాతీయ రహదారిపైకి వేగంగా వచ్చిన స్కూటరిస్టును తప్పించపోయిన కంటైనర్ లారీ అదుపు తప్పి మూడు స్కూటర్లను, మినీ వ్యానుతోపాటు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొంది. ఈ ఘటనలో నజీమ్ మొహిద్దీన్ (67), షేక్ ముజాహిద్ ఆలీ (36) వీరు ఇద్దరు తండ్రి, కుమారుడు. ఈ ప్రమాదానికి కారణంగా బావిస్తున్న స్కూటరిస్టు వి.సురేష్ (35)లుగా పోలీసులు గుర్తించారు. మృతులు ముగ్గురు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సిరిగార్డెన్ ప్రాంతానికి చెందిన వారిగా పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ప్రమాద సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అదుపుతప్పిన మినీ లారీ చెట్ల కింద మొక్కజొన్న కంకులు అమ్ముకుంటున్న వ్యాపారస్తుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మల్లిక, మాలకొండయ్య, అనిల్ మెడికవర్ వైద్యశాలకు తరలించారు. అనిల్ పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. చెన్నయ్ నుంచి విజయవాడ వైపు ప్రయాణిస్తున్న ఈ మినీ లారీ అతి వేగమే ప్రమాదానికి కారణమా, లేక డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా లేదా అని పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. రోడ్డు ప్రమాదం కారణంగా రహదారిపై అడ్డదిడ్డంగా పడిపోయి ఉన్న స్కూటర్లను తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. ఈ సమాచారం తెలు సుకున్న ఎస్‌పి డాక్టరు అజిత వేజండ్ల ఘటనా స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న తీరుతెన్నులు పరిశీలించారు. లారీ డ్రైవర్, క్లీనర్‌లు పరారయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రుద్రకోటలో బలవంతపు భూసేకరణ ఆపాలి



మాట్లాడుతున్న వ్య.కా.స
జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

ప్రజాశక్తి-కావలి కావలి మండలం, రుద్రకోట, గుమ్మడి బొందల గ్రామాల్లో బలవంతపు భూసేకరణ ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళపుల్లయ్య తెలిపారు. ఆ గ్రామాల్లోని రైతులను ,వ్యవసాయ కార్మికులను, వృత్తిదారులను కలుసుకొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య, వ్యకాస జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పచ్చని పల్లెటూరులను నాశనం చేయడానికి పూనుకుందన్నారు. అందులో భాగంగానే కావలి మండలంలో సంవత్సరానికి రెండు పంటలు పండే గ్రామాలైనా రుద్రకోట దాని మజర గ్రామం అయిన గుమ్మడి బొందల గ్రామంలో పారిశ్రామిక హబ్ కోసం 477 ఎకరాలు సస్యశ్యామలమైన భూమిని రైతులనుండి బలవంతంగా లాక్కోవాలని చూస్తుందన్నారు. ఇది చాలా బాధాకరమన్నారు. వాస్తవంగా ఇలాంటి పారిశ్రామిక హబ్‌లు, పరిశ్రమలు, పంటలు పండని ప్రభుత్వ ఖాళీ భూముల్లో ఏర్పాటు చేయాలని, అలా కాకుండా నిరుపేద రైతులను వ్యవసాయ కార్మికులను, వృత్తిదారులను కడుపు కొట్టి బల వంతంగా భూములు లాక్కోవడం దుర్మార్గమన్నారు. వెంటనే భూ సేకరణ.నోటిఫికేషన్ వెనుక తీసుకోవాలని, లేకపోతే గ్రామ ప్రజలను, రైతులను, వ్యవసాయ కార్మికులను ,వృత్తిదారులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మూలం రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి రెహనా బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, మండల కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు నివాళి



ప్రజాశక్తి నెల్లూరు : కలెక్టరేట్ శంకరన్ హాలులో.. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి వేడుకలు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఎస్‌పి కార్యాలయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు ఎస్‌పి డాక్టర్ అజిత వేజండ్ల ఆధ్వర్యంలో సిబ్బంది నివాళి అర్పించారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో...

మైనారిటీలకు చదువు దగ్గర చేయడమే మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి నిజమైన నివాళి అని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడారు. మౌలానా అబుల్ కలాం సేవలను కొనియాడారు. ఇంకా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బీపీ నరసింహ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర మాట్లాడారు.ఈ కార్యక్ర మానికి ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్ అధ్యక్షత వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ,ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్,పి షబ్బీర్, నగర అధ్యక్షుడు షేక్ ఫయాజ్ నగర కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ సమీవుల్లా, రిటైర్డ్ సంఘం నాయకులు పి. సుబ్రహ్మణ్యం, సుధాకర్, చరణ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిడిపి కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. తొలుత ఆజాద్ విగ్రహానికి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు గారు పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు పాల్గొన్నారు. టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ నిర్వహిం చారు. ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి అబుల్ కలాం ఆజాద్ సేవలను కొనియాడారు.

ఎంఎస్‌ఎంఇ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన

వర్చువల్‌గా శిలాఫలకాలను ఆవిష్కరించిన సిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి సిఎం చంద్రబాబునాయుడు కలెక్టరేట్, తిక్కన ప్రాగణం నుంచి వర్చువల్ విధానంలో సర్వేపల్లి బిట్-2 రామదాసుకండ్రిగ వద్ద ఏర్పాటుచేయనున్న ఎంఎస్‌ఎంఈ పార్కు (పారిశ్రామికవాడ)కు, మర్రిపాడు మండలం పొంగూరు వద్ద ఏర్పాటు చేయనున్న స్నేహ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు భూమి పూజ శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కిసర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి బిట్-2 రామదాసుకండ్రిగలో 57.50 ఎకరాలలో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడం ా సంతోషంగా ఉందన్నారు. మొదటివిడత 20 ఎకరాల్లో 5.50 కోట్లతో ఈ పార్కులో రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. ఈ పార్కు వలన సుమారు ఐదువేల మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు.కలెక్టరు హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వం లక్ష్యం కాగా, జిల్లాలో ఇప్పటికే 4 ఎంఎస్‌ఎంఈ పార్కులు ప్రారంభం కాగా, తాజాగా సర్వేపల్లిలో మరో ఎంఎస్‌ఎంఈ పార్కుకు సీఎం శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శివకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి



'పొలం పిలుస్తోంది'..

ప్రజాశక్తి- కందుకూరు: మండలంలోని పలుకూరు, మహదే వపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు .మండల వ్యవసా యాధికారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ శనగ పంటను పండించే రైతులకు రాయితీ పై విత్తనాలు అందజ స్తామన్నారు. ఉద్యానాధి కారి జ్యోతి మాట్లా డుతూ జామాయిల్, సరుగుడు తోటలకు బదులుగా పామాయిల్ తోటలను పెం చాలని సూచిం చారు. వ్యవసాయ సహా యకులు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన వారసులకు ఎక్స్గ్రేషియా చెల్లించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, గత సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నగర కార్పొరేషన్ కార్యాలయం ముందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా మంగళవారం నాటికి 8వ రోజుకి చేరింది. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం. సుధాకర్, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు టి వజ్రమ్మ మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండినటువంటి కార్మికులకు ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా, గత 20, 30 సంవత్సరాల నుండి కార్పొరేషన్ ని నమ్ముకొని పనిచేస్తున్న కార్మికులను అర్ధాంతరంగా తొలగించారు. వీరికి కనీసం వద్ధాప్య పెన్షన్ కూడా రావడం లేదు. మీరు ప్రభుత్వ ఉద్యోగులు అందువలన వద్ధాప్య పెన్షన్ రాదు అని చెబుతున్నారు. ఇది చాలా దారుణం. చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా చెల్లించే దాంట్లో తీవ్ర జాప్యం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఉండి చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. యూనియన్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్‌ఎం సునీల్, నగర అధ్యక్షులు మనోజ్, సుజాతమ్మ, రమా, శీను, దానియేలు ఉన్నారు.



భాస్కర్‌రెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ :సోషల్ మీడియా కేసులో అరెస్ట్ అయి నెల్లూరు జిల్లా జైలులో ఉన్న వ్యాపార వేత్త మాలపాటి భాస్కర్ రెడ్డిని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ములాఖత్ ద్వారా పరామర్శి:చారు. చంద్రశేఖర్ రెడ్డి భాస్కర్ రెడ్డిత భాస్కర్‌రెడ్డి అరెస్ట్ అక్రమమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రశ్నించేవారి గొంతు నొక్కుతుందన్నారు. ఆయన వెంట ఆలూరి సాంబశివారెడ్డి ఉన్నారు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 97 / 2024

State Bank of India, RASMEC,
Vedayapalem Branch, Nellore,
Rep. by its **Chief Manager** - Plaintiff
Vs
1. M/s. Sivani Industries,
Rep. by its Proprietor **D.Swathi**
and another - Defendants

Notice

To,
D1. M/s. Sivani Industries,
Rep. by its Proprietor **D.Swathi,** residing at : Plot / Building / Flat No. 27, Industrial Estate, A.K. Nagar, Nellore, SPSR Nellore District - 524 004.
D2. D.Swathi,
D/o **Cheemakurthi Rami Reddy,** residing at Near SBI, Mypadu Branch, Mypadu Village, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే12-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

'నారాయణ'లో శస్త్ర చికిత్సలు విజయవంతం



ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ ఆస్పత్రిలో మూర్ఛ వ్యాధి రోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్లినిక్ ద్వారా ఇప్పటి వరకూ 69 మూర్ఛ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామని ఆస్పత్రి అడిషనల్ మెడికల్ సూపరింటెండెట్ డాక్టరు అర్.హరీష్ పేర్కొన్నారు. మంగళవారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ మూర్ఛవ్యాధి గురించి ఇప్పటికీ చాలామందికి సరైన అవగాహన లేదని, జీవితాంతం మందులు మింగాల్సిందే అనే అపోహలో ఉన్నారన్నారు.మూర్ఛవ్యాధికి నూతన చికిత్సా పద్ధతులు, అధునాతన శస్త్రచికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. దేశంలో అతి కొద్దిచోట్ల మాత్రమే నిర్వహించే ఈ మూర్ఛశస్త్రచికిత్సలు మన రాష్ట్రంలో మొదటగా ఎక్కువ శాతం విజయవంతంగా నిర్వహించిన ఘనత నారాయణ హాస్పిటల్ న్యూరోసైన్సెస్ వైద్యులకే దక్కుతుందన్నారు. నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టరు ఎన్. ఎస్. సంపత్ కుమార్ మాట్లాడుతూ. మూర్ఛ శస్త్రచికిత్సకు అవసరమైన అత్యంత అధునాతన పరికరాలు, వినూత్న చికిత్సా పద్ధుతులు మరియు న్యూరాలజి, న్యూరోసర్జరీ, అనస్థీషియా వైద్యుల సమిష్టి కృషితో ఈ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. వైద్యశాల సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టరు ఎన్.ఎ సాయికిరణ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ప్రభావతి, న్యూరాలజిస్ట్ డాక్టరు డి.ఆర్ అనూష, అనస్థీషియా విభాగాధిపతి డాక్టరు కష్ణచైతన్య, న్యూరో అనస్థిటిస్టు డాక్టరు అనిల్, వైద్య బృందం, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు పరామర్శ


ప్రజాశక్తి- ఉలవపాడు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన క్షతగాత్రులకు మంగళవారం కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ పరిధిలోని అలగాయపాలెం ఎస్‌సి కాలనీ గ్రామానికి చెందిన రావినూతల ఎలమందమ్మ, రావినూతల నాగమ్మ, రావినూతల మరియమ్మ, చెరుకూరి లక్ష్మి ,చెరుకూరి సునంద లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు వెళ్లి తిరిగి ఆటోలో వస్తుండగా రోడ్డు ప్రమాద సంభవించింది. ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, తోకల.కొండయ్య ఉన్నారు. అనంతరం కరేడు గ్రామంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ కాళహస్తీశ్వర స్వామి శివాలయాన్ని సందర్శించారు.

బ్రిడ్జిల నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొండాయ పాలెం, వేదా యపాలెం రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జిల నిర్మాణంపై పలు శాఖల అధికారులతో ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ పీ.వీ. రమణ రావు , మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్ , ఆర్డీవో ఎన్.అనూష, మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రికల్ శాఖల అధికారులతో బ్రిడ్జిల నిర్మాణంపై చర్చించారు.

సిఎంను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు :ఎంఎస్ఎంఇ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రకాశం జిల్లాలోని లింగన్న పాలెం వచ్చారు. ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు చేస్తున్నారని, త్వరలో కందుకూరు నియోజకవర్గంలో కూడా ఇలాంటి పార్కు ఏర్పాటు కాబోతుందని ఎంఎల్‌ఎ తెలిపారు.



త్వరలో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో త్వరలో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు చేయబో తున్నట్లు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. మాలకొండ పుణ్యక్షేత్రం సమీపంలో సుమారు 100 ఎకరాలలో దీనిని ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు,క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు వారందరి చేత ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. హామీ మేరకు ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. తొలుత పార్టీ జెండాను పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు ఉన్నారు.



క్షేత్రస్థాయిలో ఫిర్యాదులకు పరిష్కారం

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిష్కరి ంచేందుకు 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీ ప్రాంతంలో పర్యటించారు. ప్రజలు కలుషిత తాగునీటి సరఫరా అంశంపై అందజేసిన ఫిర్యాదు పై నీటి నాణ్యతను తనిఖీ చేశారు. పోతిరెడ్డిపాడు ప్రాంతంలోని పంపు హౌస్ ను తనిఖీ చేసే నీటి నాణ్యత పరీక్షలు చేసి పరిశీలించారు.

In The Court of The Principal Civil Judge : (Junior Division) : Bhimavaram
I.A.No. 574/2025
O.S.No. 187/2023
Patti@Palaparthi Rahelamma
& another - Plaintiffs / Petitioners
Vs
Patti Suseela
& others - Defendents / Respondents

Notice to 5th Respondent

Patti Mani, W/o not known,
D/o **Venkata Ratnam,**
erst while Hindu Presently Converted to Muslim, female, age 35 years, palem, Madaraja Gudur, Nellore, A.P.
Mob No. **6300525351.**

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదులైన మీకు తెలియజేయునది ఏమనగా IA No.574/2025 లో Order 6, Rule 17 of C.P.C. కింద పిటిషన్ వేయడమైనది. సదరు పిటిషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను నోటీసులు జారీ చేయించినప్పటికీ మీరు నోటీసులు తీసుకోకుండా తప్పించుకొనుచున్నారు. కావున 5వ రెస్పాండెంటు హాజరు నిమిత్తము పై నెంబరు దావాలో పై కోర్టువారి యెదుట **తే18-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.ఎస్.ఎస్.పి.దేవి, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, భీమవరం.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 7 / 2022

State Bank of India,
Padmavathi Centre Branch, Nellore,
Rep. by its **Manager** - Plaintiff
Vs
J N Ravi Sharin - Defendant

Notice

To,
J N Ravi Sharin,
residing at D.No. 24-2-401,
Basheer Nagar, Dargamitta, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే11-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The I Addl. Motor Accident Claims Tribunal : Nellore.
M.V.O.P.No. 227 / 2024

Shaik Dasthagiri Basha - Claimant
Vs
1. Bynagari Ravi Kiran (Owner)
and 2 others - Respondents

Notice

To,
R3. Sk.Babu, S/o **Masthan,** (Driver)
Resident of Siri Gardens, Pedacherukuru Village, Nellore Rural Mandal,
SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.అంకయ్య, ఎం.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

జిఒ విడుదలయ్యే వరకూ పోరాటం



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు


చింతారెడ్డిపాళెం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవసరమైన అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వం అంగీకరిస్తున్నట్లు, అందుకు అవసరమైన జిఒ విడుదల చేసే వరకు, టెండర్ ఆహ్వానించే వరకు, వర్కుఆర్డర్, నిధులు విడుదల చేసే వరకు అండర్ ప్రజలకు ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని పూర్తి నమ్మకం ఏర్పడేదాక పోరాటం ఆపే ప్రసక్తే లేదని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో చింతారెడ్డి పాళెం జంక్షన్ అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణ రక్షణ కోసం చింతారెడ్డిపాళెం జంక్షన్ ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి ఎంతో అవసరమంటూ రాజకీయ పార్టీలకు అతీతంగా అండర్ పాస్ బ్రిడ్జి సాధన కమిటీ పేరుతో నిర్వహిస్తున్న పోరాటానికి మంచి స్పందన కనిపిస్తున్నదన్నారు. 16వ తేదిన అండర్‌పాస్ బ్రిడ్జి సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన 'మానవహారం' కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ పేరుతో, మరోవైపు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరుతో పొంతన లేని ప్రకటనలు వెలువడ్డాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా చింతారెడ్డిపాళెం జంక్షన్ ప్రాంతంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.121కోట్లు విడుదల చేసిందని మంత్రి నారాయణ చెప్పినట్లు, రూ.115 కోట్లు విడుదల చేసిందని ఎంపి వేమిరెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో ప్రకటనలు వచ్చాయన్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం జివో, టెండర్ పిలిచినట్లు అధికారికంగా ప్రకటన వెలువడినట్లు ఆధారాలు లేవన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి కాకుండా కొన్ని, అసలు పనులు ఆరంభానికి నోచుకోకుండా మరికొన్ని ఉన్నాయన్నారు. అటువంటి నేపథ్యంలో ఇటువంటి ప్రకటనలు ప్రజలు నమ్మేపరిస్థితి లేదన్నారు. ప్రకటనల్లో స్పష్టత లేదని, ఎంత మేరకు వాస్తవం ఉందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనే ముందుగా ఈ సమస్య పరిష్కారం కావాలంటే ప్రజల వైపు నుంచి ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలని, ఆ వత్తిడి ఎంత పెరిగితే అంత త్వరగా పనులు ప్రారంభం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి జివో విడుదల అయ్యే వరకు.. పనులు ప్రారంభం అవుతాయన్న ప్రజలకు నమ్మకం కుదిరే వరకు ఈ పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. అండర్‌పాస్ బ్రిడ్జి సాధనకమిటీ కన్వీనర్ కయ్యూరు శ్రీనివాసులు, సభ్యులు కట్టా సతీష్‌,జాలా సుధాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పై ఓవర్ బ్రిడ్జి, అండర్ పాస్ బ్రిడ్జి కావాలని గడిచిన 16 సంవత్సరాలుగా అనేక రకాల పోరాటాలు నిర్వహించామన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాలు ఉధృత స్థాయికి చేరుకున్న సమయంలో అధికార పార్టీ నాయకులు ఒక ప్రకటన చేయడం.. ఆ ప్రకటనలు ప్రజలు నమ్మి మోసపోయారన్నారు. ప్రజలు మోస పోవడం వల్ల పదుల సంఖ్యలో ప్రాణాలు మూల్యంగా చెల్లించి కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఉత్తర్వులు, నిధులు విడుదల అయి, నిర్మాణ పనులు ప్రారంభం అయ్యే వరకు ఈ పోరాటాన్ని నిలిపేదే లేదన్నారు. అందులో భాగంగా 16వ తేదిన నిర్వహించతల పెట్టిన మానవ హార కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛం దంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంపూర్ణమ్మ, రాజేష్, వెంకటేశ్వర్లు, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు




ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌కు టిడిపి మండల ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన వేల్పుల వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. విజయమూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఎంఎల్‌ఎ సమక్షంలో వేణుగోపాల్ ఈ మండల ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎస్‌సి కాలనీకి చెందిన వేణుగోపాల్ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా పని చేశారు. ఎన్నికల సమయంలో కాకర్ల గెలుపు కోసం ఈ మండలంలోని కాక నియోజకవర్గ స్థాయిలో తన స్నేహితులు, తనతో పాటు పనిచేసే సన్నిహితులతో, బంధువర్గం గల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎస్‌సిల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారు. ఎస్‌సి కాలనీల్లో తిష్ట వేసిన సమస్యలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా పనిచేశారు. పార్టీ అభివృద్ధి కోసం వేణుగోపాల్ ఉన్న అంకిత భావాన్ని అధ్యయనం చేసిన ఎంఎల్‌ఎ సమున్నతమైన పదవిని కట్టబెట్టారని ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛంతో వేణుగోపాల్ అభిమానులు ఎంఎల్‌ఎ శుభాకాంక్షలు తెలియజేశారు.

గురవారెడ్డి ప్రమాణ స్వీకారం



ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండల టిడిపి కన్వీనర్‌గా ఉండేలా గురవారెడ్డి వింజ మూరు ఎంఎల్‌ఎ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ టిడిపి పార్టీ బలపరచడంలో గురవారెడ్డి పాత్ర అత్యంత ముఖ్యమైనదని గురవారెడ్డి వంటి నిబద్ధత కలిగిన నాయకులు ముందుకు రావడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందన్నారు. అనంతరం గురవారెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌ఎ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటానని అని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిఇ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై గురవారెడ్డిని అభినందించారు.

టిడిపి కన్వీనర్‌గా నర్రారెడ్డి



ప్రజాశక్తి-వింజమూరు : టిడిపి నూతన మండల కన్వీనర్‌గా గూడా నర్రారెడ్డిని ఎంపిక చేశారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల కమిటీలు క్లస్టర్ ఇన్‌ఛార్జులు భూతి ఇన్‌ఛార్జులు ప్రమాణస్వీకారం చేశారు. అందులో భాగంగానే వింజమూరు మండల టిడిపి మండల కన్వీనర్‌గా గూడా నర్రారెడ్డి, ఇన్‌ఛార్జిగా చేజేర్ల వసంతరావు, బూత్ కన్వీనర్ కస్తది ఇన్‌ఛార్జులు కమిటీ మెంబర్లు కూడా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలోనే టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఏలు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.5లక్షల చెక్కు అందజేత



ప్రజాశక్తి-వింజమూరు : కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యులను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక భరోసా అందించారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఈ మేరకు విపిఆర్ సిబ్బంది శంకర్, రమేష్ తదితరులు రమేష్ కుటుంబాన్ని కలిసి చెక్కును అందించారు. ఇటీవల ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబాలకు పరామర్శించే సమయంలో తనతరపున రూ.5లక్షలు అందజేస్తానని హామీనిచ్చారు. ఇచ్చిన మాట మేరకు మంగళవారం మృతుడు రమేష్ తండ్రి మాలకొండయ్య, తల్లి సుశీలకు చెక్కును అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు కొండా మహేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు తమ కుటుంబానికి అండగా నిలబడిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

పెండ్యాల సునీల్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-కావలి : కావలిలోని విక్రమ సింహపురి యూనివర్శిటీ కాలేజీలో కామర్స్ డిపార్ట్ మెంట్ రీసెర్చ్ స్కాలర్ పెండ్యాల సునీల్‌కు డాక్టరేటు పురస్కారం లభించింది. ప్రిన్సిపాల్, కామర్స్ విభాగాధిపతి, బి.ఒ.ఎస్. చైర్మన్ ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.) పనితీరు, నెల్లూరు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. నాణ్యత, సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. రవాణా ప్రాముఖ్యత" అనే అంశంపై పెండ్యాల సునీల్ పరిశోధన చేశారు. ఈ పరిశోధనలో భాగంగా ఆర్.టి.సి. ఆంధ్రప్రదేశ్, ఎస్.ఆర్.టి.సి నెల్లూరు జిల్లాను ఎంపిక చేసుకొని, వాటి సేవలను, సమర్థనీయతను వివిధ కోణాల నుంచి విశదీకరించారు. తన పరిశోధనవల్ల ఆర్.టి.సి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విధాన నిర్మాతలు, ఆర్.టి.సి. నాయకత్వం సంస్థ ఆర్థిక, కార్యకలాప, భౌతిక పని తీరును, ప్రాంతీయ, డిపోస్థాయిలలో మెరుగు పరచడానికి ప్రోత్సాహక చర్యలు, ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, దానికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. తన పరిశోధనకు మార్గదర్శకత్వం చూపిన ఆచార్య చిలుమూరి శ్రీనివాస రావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెండ్యాల సునీల్‌కు కామర్సు డిపార్టుమెంటు అధ్యాపకులు, సహస్కాలర్స్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కార్తీకమాస వనమహోత్సవం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు జిల్లా యాదవ భవన్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు పిఎన్ఆర్ బృందావనం పల్లవోలు రోడ్డు మర్రిపాడు మండలంలో జరిగే కార్తీక మాస వనభోజన మహోత్సవం 16వ తేదీ ఉదయం 10 గంటలకు, ఉసిరి చెట్టు పూజ, శివలింగ పూజ జరుగుతుందని కమిటీ సభ్యులు ఆహ్వానానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి యదు ఎంసీయులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లా యాదవ ట్రస్ట్ భవన్ సభ్యులు బొమ్మి కిషోర్ యాదవ్, బిసి సంక్షేమ జాతీయ మహిళా కార్యదర్శి ఉడతా శైలజా, కోల్పోయిన మాధవరావు, వైఇపిఎ రామచంద్ర యాదవ్, ఆత్మకూరు పట్టణంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య, అంబటి నాగేశ్వరరావు, రాచగోర్ల శంకరయ్య, బోలిగెర్ల వెంకటేశ్వర్లు, చిల్లూరు వెంకటేశ్వర్లును కలిసి కార్తీక మాస వన మహోత్సవానికి ఆహ్వానానికి పిలుపునిచ్చారు. ఎనల్ హాస్పిటల్స్ మాగుంట లేఅవుట్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో వేదికవద్ద ఉచిత వైద్యశిబిరం, నూతనంగా నియమితు లైన యాదవ ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని తెలియజేశారు.

విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-కావలి : కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సిపిఆర్) అనేది ఛాతీ కుదింపులు, రెస్క్యూ శ్వాసలతో కూడిన అత్యవసర ప్రక్రియ అని ఇది కార్డియాక్ అరెస్ట్‌కు ప్రాణాలను కాపాడే చర్య అని జిల్లా రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ సుందరరాజు పేర్కొన్నారు. మంగళవారం కావలి మండలం సర్వాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యార్థులలు సిపిఆర్‌పై శిక్షణ, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, జూనియర్ రెడ్‌క్రాస్ బాధ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతీ విద్యాసంస్థలో సిపిఆర్, ప్రాథమిక చికిత్సపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

కమిషనర్‌కు సత్కారం



ప్రజాశక్తి-కావలి : వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా ఆధ్వర్యంలో మొంథా తుపాన్ నేపథ్యంలో గౌరవ శాసనసభ్యులు డి వి కృష్ణారెడ్డి సూచనలు సలహాలతో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, వారి సిబ్బందిని, అప్రమత్తం చేసి కావలి పట్టణంలో ముందస్తు చర్యలు, ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, ప్రమాదాలు, భారీనష్టం జరుగకుండా, పట్టణ ప్రజల మన్ననలు, అభిమానం పొందారన్నారు. సైక్లోన్ ఫైటర్ అవార్డు పొందడం చాలా సంతోషకరమైన విషయమని, మా స్వచ్ఛంద సంస్థలు, కమిషనర్‌ను దుశ్శాలువా, గులాబీమాలతో ఘనంగా సత్కరించి, శుభాభినందనలు, తెలియజేశారు. కార్యక్రమంలో మీకోసం సేవా సంస్థ, రాయపాటి దిలీప్‌కుమార్, ముస్లిం మైనారిటీ మొఘల్ సలీంబేగ్, రత్నమ్మ ఫౌండేషన్ ఎం.వి.ఎన్. ప్రసాద్ రావు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘనిబాషా, టైమ్ టు హెల్ప్ ఎన్.రమేష్, లోకసత్త ఎం.మాలకొండారెడ్డి, షేక్.రఫీ అహమ్మద్ బి.ఆర్. చారిటబుల్ ట్రస్ట్, విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ వై.వనజ, విశ్వశాంతి రమణయ్య, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో నెల్లూరుపాలెం నెల్లూరు–ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు డిఎస్పి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. సిఐ గంగాధర్ పట్టణంలోని లాడ్జిలలో తనిఖీలు నిర్వహించారు. వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాడ్జీలో దిగే వారి పేర్లు వివరాలు ఆధార్ కార్డు తప్పనిసరిగా నమోదు చేయాలని లాడ్జీ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సిఐ గంగాధర్, ఎస్ఐ జిలాని, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అరటితోటలో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మొంథా తుపాన్ వల్ల దెబ్బతిన్న అరటి తోటలను మంగళవారం అధికారులు పరిశీలించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు వెంకట్రావు పల్లి ఐటీఐ కు కలిసిన వర్షాలకు దెబ్బతిన్న అరటితోటల గురించి నష్ట పరిహారం కోసం ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను సంప్రదించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం హార్టికల్చర్ అధికారి షాహిల్ వింజమూరు, వెంకట్రావు పల్లె సచివాలయం వివిఎ ఇంద్రాణి రైతుసంఘం నాయకులు కృష్ణప్రసాద్, హరిబి వెంకట్రావుపల్లి అరటితోట రైతు ఆలూరు వెంకటేశ్వర్లు, దేవకుమార్‌తో కలిసి అరటి తోటలను సందర్శించారు. దెబ్బతిన్న అరటి తోటలో తిరుగుతూ వీడియోలను ఫోటోలను తీసుకున్నారు. త్వరలో అరటి తోట గురించి నివేదికను జిల్లా ఉద్యానవన శాఖ అధికారికి పంపుతామని వారు తెలియజేశారు. రైతు సంఘం మండల రైతులు ఈసారైనా నష్టపరిహారం వస్తే విధంగా నివేదిక ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నట్టు రైతుసంఘం నాయకులు కృష్ణప్రసాద్ అన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి-జలదంకి

టిడిపి జలదంకి మండల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం వింజమూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జలదంకి మండల కన్వీనర్‌గా చామదులకు చెందిన మునగాల తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులుగా అన్నవరం ఎస్‌సి కాలనీకి చెందిన వేల్పుల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా వోడవరుకు చెందిన జాజుల శివరామయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా 9వ మైలుకు చెందిన గంగనబోయిన మాలకొండయ్య, రామవరపాడుకు చెందిన కడియాల రమేష్ కుమార్, గట్టుపల్లి ఎస్‌సి కాలనీ చెందిన బుట్టి దర్గాబాబు, కార్యదర్శులుగా చిన్నక్రాక ఎస్‌సి కాలనీ చెందిన ముక్కు మల్లికార్జున, బ్రాహ్మణక్రాక చెందిన చింతం శ్రీనివాసులు, కోళదిబాకరిగా జలదంకి చెందిన నిమ్మరాయల మురళిలు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపునిస్తుందని మండలంలోని సీనియర్ నాయకులు మండల పార్టీ మాజీ కన్వీనర్లు పులుగుంట మధుమోహన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు నూతనంగా పదవి బాధ్యత చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంఎల్‌ఎకు 'మట్ల' సోదరుల సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజాసేవకుడు, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌కు మట్ల సోదరులు రామయ్య లక్ష్మయ్య గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగళవారం వింజమూరులో ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో సత్కరించి ఆయన ఆశీస్సులను పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ 40యేళ్ల చరిత్రలో అభివృద్ధిని చూ డని ఉదయగిరి నియోజ కవర్గంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌తో ప్రతి మండలంలో అభివృద్ధిని చూస్తున్నామని ఈ ప్రమాణ స్వీకార వేడుకల్లో కూడా కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బిసి సంఘం నాయకులు బడబాగ్ని నరసింహారాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలున్నారు.

మైనింగ్ వద్దని గ్రామస్తుల ఆవేదన



ప్రజాశక్తి - ఉదయగిరి : మూగజీవాలను గ్రామాలనే నమ్ముకున్న ప్రజలను ఇబ్బందులు పెట్టే మైనింగ్ తమకు వద్దు.. కొండే తమకు ముద్దు.. అంటూ రెవెన్యూ ప్రజా సేకరణలో గ్రామస్తులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని బండగానిపల్లి రెవెన్యూ పరిధిలో క్వార్ట్జ్ తవ్వకాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణను ఆత్మకూంతు ఆర్‌డిఒ పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండోసోల్ సోలార్ సంస్థ ప్రతిపాదించిన మైనింగ్ ప్రాజెక్ట్‌పై గ్రామంలో పూర్తిస్థాయిలో ప్రజా సేకరణ చేపట్టుటకు వచ్చామని అభిప్రాయాలను సంబంధిత ఉన్నత అధికారులకు పంపుతామని తదుపరి నిర్ణయంపై సమస్య పరిష్కారం ఉంటుందన్నారు. ముందుగా గ్రామస్తులు ముక్తకంఠంతో మైనింగ్ వద్దు అంటూ వ్యతిరేకించిన పెద్ద ఎత్తున నినాదాలతో గ్రామస్తులు వినతులను అందజేసి తవ్వకాల వ్యతిరేకతకు ఐక్యంగా గ్రామస్తులు నిలిచారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ షాజియా, పోలీసులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు వైసిపి నిరసన ప్రదర్శన



మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కావలి

12 రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో బుధవారం ఆర్.ఎస్.ఆర్. కళ్యాణ మండపం సెంటర్ నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు, తిరిగి కావలి ఆర్.డి.ఒ. కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన, తరువాత ఆర్.డి.ఒ.కు వినతి పత్రం సమర్పించే కార్యక్రమం జరుగుతుందని మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో అయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించొద్దంటూ చేపట్టిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం పూర్తి చేసుకొని, బుధవారం 12 మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వైసిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎంఎల్‌ఏ కావ్య కృష్ణారెడ్డి అబద్ధాలు చెప్పి, తీరప్రాంత వాసులను మోసం చేశారని, ఎంఎల్‌ఏ కావ్య కృష్ణారెడ్డిపై మాజీ ఎం.ఎల్.ఎ. ఘాటు విమర్శలు చేశారు. సమావేశంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, మద్దిబోయిన వీర రఘు, బీద రమేష్, జంపాని రాఘవులు, దామిశెట్టి సుధీర్ నాయుడు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మెన్‌కు విద్యుత్‌షాక్



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం నాగులపాడు, చెర్లోయడవల్లి గ్రామాలకు చెందిన విద్యుత్ లైన్‌మెన్ పాణెం.విజయ్‌కు నెల్లూరు పాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తూ ఉండగా విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆత్మకూరులో హాస్పిటల్‌కు తరలించి చికిత్స పొందుతూ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. పాణెం విజయ్ స్వగ్రామం అనంతసాగరం మండలం సంజీవనగరం గ్రామం.. విద్యుత్ నిలుపుదల చేసే విషయంలో సిబ్బంది సమన్వయలోపం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం.

కన్వీనర్‌గా 'చంద్ర' ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి మండల కన్వీనర్‌గా చంద్ర మధుసూదన్ రావును మండల కమిటీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల ఎంపికైన వారితో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ టిడిపి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. మండల కన్వీనర్‌గా చంద్ర మధుసూదన్ రావు వైస్ ప్రెసిడెంట్‌గా మాదిరెడ్డి వెంకట రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, జనరల్ సెక్రటరీలుగా మూలే వీరారెడ్డి, జి నాగేశ్వరరావు, మహబూబ్ సాహెబ్, సెక్రటరీలగా ఎం శ్రీలత, ఏ మధుసూదన్ రావు, పి.చిన్నసుబ్బయ్య, ట్రెజరర్‌గా పి.బాలచందర్, క్లస్టర్ ఇన్‌ఛార్జులుగా పోకా మహేష్, కో క్లసర్డ్ ఇన్‌ఛార్జి పేరం సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జులుగా నాదెళ్ళ రాజా, ముజ్జే లక్ష్మీనారాయణ, దేవనబోయిన మధు, గుర్రం గోపి, ఎం.వెంగయ్యలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ మధు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ సహకారంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, పొద మాధవ, కొత్తులూరి మహాదేవ, తెల్లగొర్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



చంద్ర మధుసూధన్‌రావును సన్మానిస్తున్న నాయకులు

చంద్రకు ఘన సత్కారం

మండల కన్వీనర్‌గా వరుసగా మరోసారి ఎన్నికైన చంద్ర మధుసూదన్ రావును పామూరు పల్లి సర్పంచ్ తెల్లగొర్ల సుశీల వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తొడుగుపల్లి టిడిపి నాయకులు దానెంకుల నాగేంద్ర, మాదినేని వెంగళరావు, నక్కల నాగేశ్వరరావు, నక్కల నాగార్జున, నక్కల నాగయ్య, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మౌలానా అబుల్ కలాంకు ఘన నివాళులు



కావలిలో..

ప్రజాశక్తి-కావలి : భారతరత్న, కేంద్ర ప్రప్రథమ విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించు కొని, స్థానిక డాక్టర్ ఎల్.కె.ఆర్. విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో బ్రిటీష్ వారిని ధైర్యంగా ఎదిరించి, పోరాడిన పోరాట పటిమను పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సి.హెచ్. బ్రహ్మయ్య తెలియజేశారు. మైనారిటీ దినోత్సవ ప్రాధాన్యతను గూర్చి విద్యార్థులకు పాఠశాల హింది ఉపాధ్యాయుడు షేక్.ఖాదర్ షరీఫ్ వివరిస్తూ, విభిన్న మతాలు కలిగిన భారత దేశంలో భారతీయ పౌరులు ఐకమత్యంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు జి.కళ్యాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి మంగళవారం ముసునూరు గురుకుల గిరిజన బాలికల పాఠశాల ఆవరణలో అబుల్‌కలాంఆజాద్ 130వజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు సుప్రియ, శిరీష, వెంకటేశ్వరమ్మ, అరుణకుమారి, రేష్మి, జ్యోతి, పద్మ, మహేశ్వరి కళ్యాణి, ఝాన్సీ, సురేఖ, స్పందన, విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా జరిపారు. ఈఈసందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి పూలమాలలు వేసి ఘన నివా ళు లర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రాధ, పీ–4 ఉద్యోగులు, ఆఫీస్ సబార్డినేట్లు ఉన్నారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో... భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక సీతాపోలయ్య భవనంలో ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి ఎస్‌కె బాబు, పచ్చిపాల శ్రీనివాసులరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌కె చాన్‌బాషా మాట్లాడారు. గండవరపు బుజ్జయ్య, ఎస్‌కె ఫాతిమా, వెంకటేశ్వర్లు, పి రమణయ్య, గౌరీ శంకర్, ఎస్‌కె ఎజ్దానీ, ఎస్‌కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : స్వాతంత్ర సమరయోధులు, మన దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక, మంగళవారం స్థానిక ఆజాద్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామల మధు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, జియా, మౌలానా అజీజ్, జిలాని, సంజయ్, షబ్బీర్, సర్తాజ్, లతీఫ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కన్వీనర్‌గా 'చింతల'



ప్రజాశక్తి-సీతారాంపురం

టిడిపి మండల నూతన కన్వీనర్‌గా చింతల శ్రీనివాసులును మండల కమిటీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లుగా ఎంపికైన వారితో మంగళవారం ఎంఎల్‌ఏ కాకర్ల సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ చింతల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ సహకారంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనను కన్వీనర్‌గా ఎంపిక చేసిన శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం పరకొండపాడు నివాసి **చెరుకూరి అంజయ్య,** కుమారుడు బ్రహ్మయ్యకు చెందిన **కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్** కంపెనీ షేర్స్ ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. **లెడ్జర్ ఫోలియో నెంబర్ 01822578, సర్టిఫికెట్ నెంబర్ 155140** కు సంబంధించి **Dist 7424289141** నుంచి **7424289640** మధ్యగల **500 షేర్ల** తాలూకు ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. పరకొండపాడు గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై కందుకూరు వెళుతుండగా పోయినవి. ఒరిజినల్ డాక్యుమెంట్లు దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
చెరుకూరి బ్రహ్మయ్య, తండ్రి **అంజయ్య**
పరకొండపాడు గ్రామం, గుడ్లూరు (మం),
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సెల్ నెం: **98491 59610**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT. DISPUTE NO.68/2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman....Disputant
Vs.
Mr.N.Kavitha & Others .... Opponents
4) Gorentla Bhulakshmi W/o G.Srinivasa Rao, aged 44 years, Prop. M/s Chandana Super Market, G-1, Sri Lakshmi Balaji Elite, Padmavathi Nagar, Nellore.
5) Yaramaka Siva Prasad Reddy S/o Y.Chandra Sekhar Reddy, Prop. M/s Saketh Electrical & Engg. Works Opp GVRR College, Sapthagiri Colony, Vedayapalem, Nellore. Residing 26-3-2556, Sapthagiri Colony, GVRR College, AK Nagar, Nellore

Please take notice that the above dispute is filed againstOpp. No.4,5 of you and others for recovery of Rs. 10,68,076/- (Rupees Ten Lakhs Sixty Eight Thousand Seventy Six Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.
(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

గ్రామ పంచాయతీ కార్యాలయం - సిరిపురం
కావలి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వేలం ప్రకటన తేది: 11-11-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి మండలం, సిరిపురం గ్రామపంచాయతీ నందు గల మైనర్ ఇరిగేషన్ చెరువులు అయిన సిరిపురం చెరువు మరియు నారాయణపురం చెరువులో చేపలు వేసి పట్టుకొనుటకు **తేది:01-07-2025** నుండి **30-06-2026** వరకు **(ఒక సంవత్సర కాలం మాత్రమే) (1435 ఫసలి)** తేదీ **15-11-2025** న **ఉదయం 11.00 గంటలకు** శ్రీయుత Dy MPDO, కావలి వారి సమక్షంలో వేలం జరుపబడును. సిరిపురం గ్రామ సచివాలయంలో వేలం పాట నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఒక్కొక్క చెరువుకి **రూ.10,000/-** ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. వేలంలో పాల్గొన్న హెచ్చు పాట దారులకు చెరువులో చేపలు పెంచుకొని పట్టుకొనుటకు అనుమతించబడును. ఇతర వివరములకు సిరిపురం గ్రామపంచాయతీ కార్యాలయం పని దినములలో పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును. వేలం పాట నిర్వహించుటకు మరియు రద్దు పరచుటకు ఎటువంటి సమాచారం లేకుండా గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

ఇట్లు
బి. విజయకుమార్ బాబు, పంచాయతీ కార్యదర్శి,
సిరిపురం గ్రామపంచాయతీ, కావలి (మం), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

In The Court of The First Additional District Judge, Nellore.
IA No. 113/2024
OS No.02/2012

Between :
Annadevula Malini,
W/O **Dr. Govinda Reddy** - Petitioner & Plaintiff
Vs
Kaliki Venkatrami Reddy
& 19 others - Respondents / Defendents

Notice

To,
R18) **Jonnalagadda Mohana Vamsi,** S/o Late **Padmaja Mohan Rao,** Hindu, aged 45 years, home maker 20/470, Walkers Road, Mulapet, Nellore -524003.
R19) **Jonnalagadda Krishna Priya,** W/o **Chebrolu Murali,** Hindu, aged 40years, home maker, 20/470,Walkers Road, Mulapet, Nellore -524003. అనువారికి, ఈ నంబరున పిటిషనర్ మీపై Section 5 Limitation Act ప్రకారం, పిటిషన్ దాఖలు చేసి యున్నందున మీకు నోటీసునిమిత్తం **తే.25-11-2025ది.** కి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30.గం.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

ఇట్లు
వై.రామయ్య
పిటిషనరు తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The First Additional District Judge, Nellore.
IA No. 114/2024
OS No.02/2012

Between :
Annadevula Malini,
W/O **Dr. Govinda Reddy** - Petitioner & Plaintiff
Vs
Kaliki Venkatrami Reddy
& 19 others - Respondents / Defendents

Notice

To,
R18) **Jonnalagadda Mohana Vamsi,** S/o Late **Padmaja Mohan Rao,** Hindu, aged 45 years, home maker 20/470, Walkers Road, Mulapet, Nellore -524003.
R19) **Jonnalagadda Krishna Priya,** W/o **Chebrolu Murali,** Hindu, aged 40years, home maker, 20/470,Walkers Road, Mulapet, Nellore -524003. అనువారికి, ఈ నంబరున పిటిషనర్ మీపై U/Or22 Rul 9 CPC పిటిషన్ దాఖలు చేసి యున్నందున మీకు నోటీసునిమిత్తం **తే.25-11-2025ది.** కి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30.గం.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

ఇట్లు
వై.రామయ్య
పిటిషనరు తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The First Additional District Judge, Nellore.
IA No. 115/2024
OS No.02/2012

Between :
Annadevula Malini,
W/O **Dr. Govinda Reddy** - Petitioner & Plaintiff
Vs
Kaliki Venkatrami Reddy
& 19 others - Respondents / Defendents

Notice

To,
R18) **Jonnalagadda Mohana Vamsi,** S/o Late **Padmaja Mohan Rao,** Hindu, aged 45 years, home maker 20/470, Walkers Road, Mulapet, Nellore -524003.
R19) **Jonnalagadda Krishna Priya,** W/o **Chebrolu Murali,** Hindu, aged 40years, home maker, 20/470,Walkers Road, Mulapet, Nellore -524003. అనువారికి, ఈ నంబరున పిటిషనర్ మీపై U/Or22 Rul 4.CPC ప్రకారం పిటిషన్ దాఖలు చేసి యున్నందున మీకు నోటీసునిమిత్తం **తే.25-11-2025ది.** కి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30.గం.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

ఇట్లు
వై.రామయ్య
పిటిషనరు తరపు న్యాయవాది, నెల్లూరు.

వేగూరులో ఆగిన పూడికతీత..

ప్రజాశక్తి-కోవూరు: వేగూరు పంచాయతీలోని వంటగుంట పంటకాలువకు గత ఐదు సంవత్సరాలుగా పూడికతీత జరగక రైతులు భారీ ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో ఇరిగేషన్ శాఖ అధికారులు పూడికతీత పనులు ప్రారంభించగా, రైతుల ఆశలకు నీరూరింది.ఈ కాలువ ద్వారా 100 ఎకరాలకు పైగా సాగు జరుగుతున్నందున మంగళవారం రైతులు స్వచ్ఛందంగా పూడికతీత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే ఆ ప్రాంతంలో ఇటీవలి కాలంలో పొలాలు కొనుగోలు చేసిన ఓ ప్రభుత్వ ఉద్యోగి జేసీబీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పనులు కొనసాగిస్తే కోర్టు కేసులు పెడతామని బెదిరించడంతో కార్మికులు, యంత్ర సిబ్బంది పనులు ఆపివేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కాలువ ద్వారా గత 90 సంవత్సరాలుగా సాగు జరుగుతోంది. ఆ ఉద్యోగి కాలువ పై నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు, ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా కాలువలో పైపులు వేసి నీటిని అక్రమంగా వాడుకుంటున్నారని ఆరోపించారు.తనకు పొలం మాత్రమే అమ్మానని, కాలువపై హక్కు లేదని పూర్వపు భూస్వామి చెప్పినప్పటికీ, ఆ ఉద్యోగి మాట వినడం లేదని రైతులు తెలిపారు.గత ప్రభుత్వ కాలంలోనూ ఇదే వ్యక్తి శివాయి ప్రాంతంలో అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించినా, అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇవన్నీ జిల్లా అధికారులు పరిశీలిస్తే మరిన్ని అక్రమాలు బయటపడ తాయని రైతులు పేర్కొన్నారు. రైతులు శ్రీనివాసులు, పెంచలయ్య, సుమన్ తదితరులు మాట్లాడుతూ "కాలువ మా ప్రాణాధారం. పూడికతీత ఆపేస్తే సాగు ఎలా సాగుతు ంది? ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు జోక్యం చేసుకుని మా సమస్యకు పరిష్కారం చూపాలి" అంటూ వేడుకున్నారు.


మాట్లాడుతున్న రైతులు

వరిగొండ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నాగార్జున యూనివర్సిటీలో జరిగిన నేషనల్ సైన్స్ డ్రామా పోటీలలో తోటపల్లిగూడూరు మండలం, వరిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించారు. నెల్లూరు జిల్లాకు గుర్తింపు తెచ్చిన వరిగొండ జెడిపిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రాజ బాలాజీ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన డిఇఒ ఆఫీసులో విద్యార్థులకు బహు మతులు ఇచ్చి అభినందించారు. ఇటువంటి యాక్టివిటీస్ తో పాటు చదువులో కూడా బాగా రాణించి పాఠశాల పేరుని నిలబెట్టాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో బెస్ట్ డ్రామాగా "రైతే రాజు స్మార్ట్ టెక్నాలజీతో" అనే నాటికని వేసి రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయి అక్కడ కూడా తృతీయ బహుమతి సాధించిన విషయం తెలిసిందే. జిల్లా సైన్స్ ఆఫీసర్ శివారెడ్డి విద్యార్థులకు బహుమతులు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు టి సురేంద్రబాబు, నాటికకు దర్శకత్వం వహించిన టీచర్ పై శ్రీనివా సులు, సైన్స్ టీచర్ అజ్మల్, విద్యార్థులు అఖిల్, చరణ్ అశోక్, మహీధర్, ఫణి కుమార్, కేశవర్ధన్, శ్రీ వర్ష పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న దృశ్యం

టిడిపి రథసారథుల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-వింజమూరు: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర టిడిపి కమిటీ అధ్యక్షులు సూచనల మేరకు పండుగ వాతావ రణంలో టిడిపి ప్రధాన కార్యాలయంలో మంగళవారం మండలం, క్లస్టర్, యూనిట్ కమిటీలు అధ్యక్ష కార్యద ర్శులు నియామక ప్రమాణ స్వీకార మహోత్సవం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి పి.చెంచల బాబు యాదవ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డిలు హాజరయ్యారు. వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, దుత్తలూరు మండల కన్వీనర్‌గా ఉండేల గురువారెడ్డి, వరికుంటపాడు మండల కన్వీనర్‌గా చంద్ర మధుసూదన్ రావు, సీతారాంపురం కన్వీనర్‌గా చింతల శ్రీనివాసులు, కొండాపురం కన్వీనర్‌గా పోలినేని చంద్రబాబు నాయుడు, జలదంకి మండల కన్వీనర్‌గా మునగాల తిరుమలరెడ్డి, అలాగే మండల క్లస్టర్ ఇన్‌ఛార్జులుగా సీతారాంపురం తోకల రామచంద్ర, ఉదయగిరి షేక్ రియాజ్, దుత్తలూరు, తళ్లూరి దయానందం, వరికుంటపాడు, పోక మహేష్, వింజమూరు చేట్రోలు వసంతరావు, కొండాపురం పోలినేని రమేష్, కలిగిరి కల్లూరి చంద్రమౌళి, గంజం రాఘవేంద్ర, జలదంకి మందపల్లి మాల్యాద్రి, పూనూరు భాస్కర్ రెడ్డి, కోక్లస్టర్ ఇన్‌ఛార్జులుగా పేరం సుధాకర్‌రెడ్డి, మారెళ్ళ మల్లికార్జున, పాముల పాటి మాల్యాద్రి, అంబటి శంకరయ్య, నోటి మల్లికార్జున, దివి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శిలుగా, ముత్తూరు సుమన్ బాబు, పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, బద్దిపూడి మాచర్ల, జాజుల శివరామయ్య, చల్లా శ్రీనివాసులు యాదవ్, కందుకూరి వెంకటేశ్వర్లు, వీరితోపాటు మండల పార్టీ ఆర్గనైసింగ్ సెక్రెటరీలు, సెక్రటరీలు, కోశాధికారులు, మరియు యూనిట్ ఇన్చార్జిలుగా మరో 95 మందితో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో 8 మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న నాయకులు

ఎన్‌డిసి డైరెక్టర్ అల్తాఫ్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా తోటపల్లిగూడూరు మండలం, మాచర్ల వారిపాలెం గ్రామానికి చెందిన షేక్. అల్తాఫ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్ర మంలో ఏపీ స్టేట్ నూర్ బాషా, దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ,సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్తాఫ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభు త్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్ తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటనతో నిరుపేద కుటుంబం కట్టు బట్టలతో వీధిన పడింది. వివరాలిలా వున్నాయి. తోటపల్లిగూడూరు మండలం, ఇస్కపాలెం పంచాయతీ ఖరేశ్వరపురం ప్రాంతంలో నివాసముంటున్న ఆటో డ్రైవర్ ఎంబేటి వెంకటేశ్వరులు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో దాచి ఉంచిన పొదుపు సభ్యులు డబ్బులు 13 వేల రూపాయలు, ఆటో నడిపి సంపాదించిన రూ.12 వేలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అంతేకాకుండా ఫ్రిడ్జ్, దుస్తులు, ఇంటి సామగ్రి మొత్తం మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు వెంకటేశ్వర్లు వాపోతున్నాడు. కేవలం కట్టు బట్టలు మినహా మొత్తం అగ్ని ప్రమాదంలో కాలిపోయాయని వెంకటేశ్వర్లు తెలిపారు. అదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయట పడ్డారు. చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పేశారు. అప్పటికే మొత్తం కాలిపోయాయి. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయామని ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిణి శైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బి.శైలజ మాట్లాడుతూ రైతులందరికీ రైతు సేవా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉన్నదని కాబట్టి రైతులు ఆందోళన చెందకుండా పంటలకు సిఫార్సు చేసిన మేరకు మాత్రమే ఎరువులు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఈ.ఓ .పౌలు, వి.ఏ.ఏ. శ్రీవాణి, వై.వెంకటేశ్వర్లురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు యర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు

.**ప్రజాశక్తి-అనంతసాగరం** : మండలంలోని లింగంగుంట, మంచాలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసా యాధికారి శైలజాకుమారి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి కృష్ణవేణి, విఎఎ పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.

ఉప్పు కార్మికులుగా జీవించాం..పరిహారం ఏది.

ప్రజాశక్తి-ముత్తుకూరు: ఉప్పు కార్మికులుగా జీవించామని భూములు కోల్పోయిన తమకు నష్టపరిహారం ఏది అని రామచంద్రారెడ్డి పీపుల్స్ సాల్ట్ సొసైటి పరిధిలోని కొంతమంది బాధితులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నష్ట పరిహారం చెల్లిస్తూ ఉపాధి చూపాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం తహశీల్దార్ స్వప్న రెవెన్యూ కార్యాలయంలో బాధితులను విచారించారు. సొసైటి సభ్యులు చెప్పిన వివరాలను ఆమె నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు.

విత్తన శుద్ధిపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: వరి పంటలు నాటే రైతులు విత్తన శుద్ధిపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మండల పరిధిలోని అప్పసముద్రం గుడినెరవ గ్రామాలలో జరుగు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వరి నార్లు పోయటానికి సిద్ధంగా ఉన్నారని విత్తనసుద్ధి గురించి పంచాయతీ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో నేషనల్ ఎడ్యుకేషన్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో భారత మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ ఎడ్యుకేషన్ డేను కళాశాల ఐఐసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ, వి రమణారెడ్డి, డాక్టర్ సత్య నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ పి.బృందావని పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: తన పై మోపిన నిరాధార ఆరోపణలు అవాస్తవమని నగరానికి చెందిన వి.ధనలక్ష్మి తెలిపింది. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను అధిక మొత్తంలో అప్పుగా నగదు తీసుకున్నట్లు తన పై, నగరానికి చెందిన నాగభూషణమ్మ లేనిపోని అవాస్త వాలైన ఆరోపణలను చేసిందని తెలిపారు. ఆ ఆరోపణలలో ఏ ఒక్కటి వాస్తవం కాదని ఖండిస్తున్నానని అన్నారు. పలు ఛానల్లో, వార్తా పత్రికలలో తనపై వచ్చిన వార్తలు అవాస్తవమని తెలి పారు.

ర్యాలీ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి: వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను నిరసిస్తూ చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచనలు మేరకు నియోజకవర్గం వైసిపి యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు జరిగే భారీ ర్యాలీ నియోజకవర్గ ప్రతి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పి4 కార్యక్రమం కింద దత్తత తీసుకున్న 24 బంగారు కుటుంబాలకు సంయుక్త సేవాసంస్థ సభ్యులు నిత్యావసర వస్తువులు, బియ్యం, కూర గాయలు వితరణ చేశారు. మంగళవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్‌డిఒ ఎం.వంశీకృష్ణ, ఎంపిడిఒ సిహెచ్.శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్, వారి కుటుంబ సభ్యుల సహకారంతో 14మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య నిమిత్తం ఆర్‌డిఒ వంశీకృష్ణ, ఎంపిడిఒ శ్రీదేవి చేతుల మీదుగా రూ.1,44,000 అందజేశారు. పి4 కార్యక్రమానికి మరింత తోడ్పాటు అందిస్తున్న డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ సిహెచ్ విజయ భాస్కరరావు, డాక్టర్ పి.శివప్రసాద్, ఎం.అజిత్‌బాబు, వెంకన్న, పి.రాజా, పి.ఎ.జాఫర్‌ఖాన్, ఎం.చంద్రశేఖర్, పి వి సాయితేజతో పాటు సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.సురేంద్రను ఆర్‌డిఒ వంశీకృష్ణ, ఎంపిడిఒ శ్రీదేవి అభినం దించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మాన్ని కావలి నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్, పి4 కో ఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం, సీపీఏపీయూ యూనిట్ సభ్యులు విజయవంతంగా సమన్వయ పరిచారు.

ఎఎస్‌పేటలో 'అందల్ మాలిక్'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట గ్రామపంచాయతీలోని గండువారిపల్లి గ్రామంలో గౌసే పాక్ సర్కార్ స్వాములవారి 15వ గంధ మహోత్సవంలో భాగంగా హజరత్ పీర్ సయ్యద్ మహబూబ్ అలీ భాషా షా కాదిరి అల్ కలందరి నాయవే రూహు రోషన్ స్వామి వారి ఆధ్వర్యంలో అందల్ మాలిక్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పేట, గండువారిపల్లి గ్రామాల్లోని మహిళలు ,భక్తులు, స్వామివారి శిష్యులు విరివిరిగా పాల్గొన్నారు.